## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ఆహ్వానం అందజేస్తున్న మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు

ఖమ్మం, మే 2 : గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఆగస్టులో అమెరికాలో జరిగే మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు. ఎంపీ రవిచంద్రను అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యుడు, కన్వీనర్ సంగని రజనీకాంత్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ తదితరులు శుక్రవారం మధ్యాహ్నం కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన మున్నూరుకాపు ప్రముఖులందరిని ఒకే వేదిక మీదకు తీసుకొచ్చేందుకు ఆగస్టు 30, 31వ తేదీల్లో అమెరికాలోని లీస్ బర్గులో మహాసభ నిర్వహిస్తున్నట్లు రజనీకాంత్ తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన తాతా మధు



గుడ్డూరు రమేశ్ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు

బోనకల్లు, మే 2: మండలంలోని బీఆర్‌ఎస్ చెందిన కుటుంబాలను స్థానిక నాయకులతో కలిసి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు శుక్రవారం పరామర్శించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్ తండ్రి నారాయణ, లక్ష్మీపురం గ్రామంలో గుడ్డూరు రమేశ్, నారాయణపురం గ్రామానికి చెందిన రైతు సంఘం మండల అధ్యక్షుడు కాకాని శ్రీనివాసరావును ఆయన పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో చుంచు విజయ్‌కుమార్, చేబ్రోలు మల్లికార్జునరావు, పెంట్యాల పుల్లయ్య, బంధం శ్రీనివాసరావు, బానోత్ కొండ, వేమూరు ప్రసాద్, ఇటికాల శ్రీనివాసరావు, గడ్డం శ్రీనివాసరావు, బెజవాడ మల్లికార్జునరావు, కంచర్ల అచ్చయ్య, పాపినేని రామారావు, సయ్యద్ మదార్‌సాహెబ్, కంచర్ల బాబు, జెర్రిపోతుల రవీందర్, సాదినేని శ్రీనివాసరావు, సురేందర్, కృష్ణ, చారి పాల్గొన్నారు.

## ఇగ్నైట్ స్కూల్‌లో సరస్వతీ పూజ

### పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్కూల్ డైరెక్టర్స్

ఖమ్మం అర్బన్, మే 2 : ఖమ్మం గరంలోని ఇగ్నైట్ నూతన పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సరస్వతీ పూజలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునాతన వసతులతో అందుబాటు ఫీజులతో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యను అందించాలని యాజమాన్యానికి సూచించారు. డైరెక్టర్స్ పాటి మాధవరావు, గుర్రం శ్రీహరి, దనిశెట్టి రాజేష్, తమ్మ రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విద్యాబోధనలో అనుభవం ఉందన్నారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చావా మాధురి నారాయణరావు, సరిపూడి రమాదేవి సతీష్, చిరుమామిళ్ళ లక్ష్మీనాగేశ్వరరావు, ఆళ్ళ నిరిషారెడ్డి, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బొప్పన కృష్ణ పాల్గొన్నారు.

## మసీద్ నూతన కమిటీ ఎంపిక



మసీద్ నూతన కమిటీ సభ్యులు

రఘునాధపాలెం, మే 2 : ఖమ్మం నగరంలోని మసీద్ ఏ ఖుబా నూతన కమిటీకి రాజ్యాం పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్‌సాదిక్ అలీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పాండురంగాపురంలోని మసీద్ ఏ ఖుబా ఆవరణలో నూతనంగా నియమితులైన అధ్యక్షులు సదర్ ఎండీ ఫయాజ్, కమిటీ పూర్వ బాధ్యులు, నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యక్షులుగా ఎండి కలీముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా షేక్‌ఖాసిం, జాయింట్ సెక్రటరీగా ఎండి హూస్సేన్‌మియా, ప్రచార కార్యదర్శిగా షేక్ జానిపాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ హషిం షరీఫ్, కోశాధికారిగా మహ్మద్ జాఫర్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, KALIYAMOORTHY SHANKAR, R/O. 5-4-187, GANDHI NAGAR, NAVABHARATH, SILL CAMPUS, PALWANCHA, BHADRADRI KOTHAGUDEM - 507154, T.S. Changed my name as NATARAJAPURAM KALAYAMOORTHI SANKAR (NK SANKAR), S/O. KALAYAMOORTHI.
KMM -

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఇందోజు రమేశ్

పెనుబల్లి, మే 2: కల్లూరు మండల నూతన లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఇందోజు రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కల్లూరు పట్టణంలోని ఆర్య వైశ్య కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ చలువాది నగేశ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీ కిన్నెర ఆనందరావు, ట్రెజరర్ దారా శ్రీనివాసరావు, వైస్‌ప్రెసిడెంట్ రాయల మురళీధర్‌రావును ఎన్నుకున్నారు. గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల అచ్యుతరావు, గులివెందుల అప్పలనాయుడు, గుర్రం చిన్నశ్రీను, అనుమోలు వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# 'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.. బలగాలను ఉపసంహరించాలి
- ఖమ్మంలో అఖిలపక్ష మానవహారంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు






జడ్పీసెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నేతలు, మాట్లాడుతున్న తాతా

ఖమ్మం, మే 2: ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని శాసనమండలి సభ్యుడు, బీఆర్‌ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు డిమాండ్ చేశారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, బలగాలను ఉపసంహరించాలని కోరారు. మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న నరమేధాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ అఖిలపక్షాలు, ప్రజాసంఘాల, ప్రజాస్వామిక హక్కుల వేదికల ఆధ్వర్యంలో ఖమ్మంలో శుక్రవారం నిర్వహించిన మానవహారంలో తాతా మధు మాట్లాడారు. శాంతి చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, కాల్పుల విరమణ పాటించాలని మావోయిస్టు పార్టీ నేతలు లేఖల ద్వారా తెలియజేసినప్పటికీ కనీస స్పందనలేకపోవడం మోదీ నిరంకుశపాలనకు నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే విధంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ సహా వామపక్షాలు, ఇతర ప్రజా సంఘాల నుంచి పగడాల నాగరాజు, పోట్ల నాగేశ్వరరావు, నున్నా నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, గోకినపల్లి వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, గోపగాని శంకర్రావు, దేవిరెడ్డి విజయ్, డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, కాకి భాస్కర్, రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట

చర్ల, మే 2: చర్ల అటవీశాఖ పరిధిలోని శివలింగాపురం, ఆర్ కొత్తగూడెం ఆర్‌వోఎఫ్‌ఆర్‌లో గ్రావెల్ తవ్వకాలకు అధికారులు అడ్డుకట్ట వేస్తున్నారు. మండలానికి ఇటీవల మంజూరైన ఇసుక ర్యాంపులకు రహదారుల నిర్మాణం కోసం అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న వాహనాలను చర్ల ఫారెస్ట్ రేంజర్ జి.ద్వాలియా ఆధ్వర్యంలో సిబ్బంది రెండు రోజుల కిందట సీజ్ చేసి తమ కార్యాలయానికి తరలించారు. వాటి యజమానులకు భద్రాచలం డీఎఫ్‌వో జరిమానా విధించారు.

## 'ఉత్తమ' విద్యార్థులకు సన్మానం

అశ్వారావుపేట, మే 2: పదోతరగతిలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను శుక్రవారం మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు సన్మానించారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఎంఈవో ప్రసాదరావు పాల్గొన్నారు.

## తగ్గిన పామాయిల్ గెలల ధర

అశ్వారావుపేట, మే 2: పామాయిల్ గెలల ధర ఏప్రిల్ నెలకుగాను తగ్గినట్లు ఆయిల్‌ఫెడ్ శుక్రవారం ప్రకటించింది. పామాయిల్ టన్ను గెలల ధర మార్చి నెలలో రూ.21 వేలు ఉంది. అది ఏప్రిల్ నెలకు ఏకంగా రూ.942 తగ్గి రూ.20.058కు చేరింది. కొత్త ధరను శుక్రవారం ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్‌రెడ్డి ప్రకటించారు. ఆయిల్ రికవరీ శాతం పెంపునకు నాణ్యమైన గెలలను మాత్రమే రైతులు సేకరించాలని ఆయన కోరారు.

## పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి

పాల్వంచ, మే 2: పహల్గాం ఉగ్రదాడి మృతులకు పాల్వంచ మున్నూరు కాపు సంఘం బాధ్యులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులు వెలిగించి ప్రదర్శన చేశారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



స్టేడియంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల, కలెక్టర్

ఖమ్మం సిటీ, మే 2 : ఒక సంస్థ, వ్యవస్థ ఏదైనా సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ, జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్, రూ.50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మితమవుతున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ కారణంగా భవిష్యత్‌లో మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రికెట్ స్టేడియం నిర్మాణానికి 20ఎకరాల భూమిని గుర్తించాలని ఖమ్మం ఆర్డీవోకు సూచించారు. రూ.1.25 కోట్లతో ఐటీ హబ్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు నిర్మించనున్న ఫుట్‌పాత్ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, క్రీడా అసోసియేషన్‌ల ప్రతినిధులు, క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్‌దత్ తదితరులు

ఖమ్మం, మే 2 : భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు మండలాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 23 రెవెన్యూ గ్రామాల నుంచి 3వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 1,264 సాదాబైనమా దరఖాస్తులు వచ్చాయని, కటాఫ్ తేదీ 2 జూన్ 2014 తర్వాత 700 మంది, కటాఫ్ తేదీలోపు ఉన్న దరఖాస్తులు 564 ఉన్నాయని, వీటిలో 264 ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్నారని, క్షేత్రస్థాయి తనిఖీలో 30 మంది మాత్రమే ఫీల్డ్‌లో ఉన్నారని తెలిపారు. సమావేశంలో ఎస్డీసీ ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు నరసింహారావు, ఎల్.రాజేందర్, హౌసింగ్ ఈఈ భూక్యా శ్రీనివాస్, డీపీవో ఆశాలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

పెనుబల్లి, మే 2: మండలంలోని ముత్తగూడెం గ్రామంలో ఎంపీ నిధులు రూ.9 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి శంకుస్థాపన చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్‌చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, వైస్‌చైర్మన్ కోటేశ్వరరావు, సత్తుపల్లి మాజీ వైస్‌చైర్మన్ తోట సుజలరాణి, నాయకులు పసుమర్తి విశ్వనాథ్, పంది వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన**

సత్తుపల్లిటౌన్, మే 2: పట్టణంలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఎంపీ నిధులు రూ.37 లక్షలతో నిర్మించనున్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి శుక్రవారం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీముఖ్యమంత్రి జలగడం వెంగళ్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న దండు ఆదినారాయణ

సత్తుపల్లిటౌన్, మే 2: 35 సంవత్సరాలుగా చేరుకుపల్లిలో తుమ్మలనగర్‌కు చెందిన గిరిజనులు పోడు కొట్టి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తుమ్మలపల్లిలో ఆయన మాట్లాడుతూ 2005 కంటే ముందు నుంచి గిరిజనులు పోడు భూములు సాగు చేసుకుంటున్నారని, అట్టి భూములను ఫారెస్ట్ అధికారులు గిరిజనులకు చెందకుండా ఇబ్బంది పెడుతున్నారని, గిరిజనులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం గిరిజనుల భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తాటి వీరభద్రం, గడ్డం కృష్ణయ్య, తారబోయిన రాజు, తాటి రాజు, తాటి చిన్నవీరభద్రం, ఎస్‌కే.రంజాన్‌బీ, ఎస్‌కే.హమీదాబి, అజయ్, ఎస్‌కే.లాల్‌మహమ్మద్, తాటి కుమారి, తాటి రాజమ్మ, గడ్డం తిరుపతమ్మ, భద్రమ్మ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన



ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ ఉద్యోగులు

మధిర, మే 2: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కుటుంబ పోషణ భారం కావడంతో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట శుక్రవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను మంజూరు చేసి ఉద్యోగులకు పేస్కేల్‌ను త్వరగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బొల్లెద్దు విజయ్‌కుమార్, రేలచర్ల అనిల్‌కుమార్, వేల్పుల ముత్తయ్య, గుజ్జర్లపూడి శాంతయ్య, సగ్గుర్తి గిరిష్, ఆదరం సుజాత పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



శ్రీను (ఫైల్)

ఖమ్మం రూరల్, మే 2: మండలంలోని ఆరెంపుల గ్రామానికి చెందిన ఆరెంపుల శ్రీను (50) వడదెబ్బతో మృతి చెందారు. కొద్ది రోజులుగా పెరిగిన ఉష్ణోగ్రత కారణంగా శ్రీను గురువారం తీవ్ర అస్వస్థకు గురి కావడంతో కుటుంబ సభ్యులు మధ్యాహ్నం ఖమ్మం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులతో కలిసి శుక్రవారం ఆరెంపులలోని శ్రీను ఇంటికెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పేకాటస్థావరంపై పోలీసుల దాడి

మధిర, మే 2: మండలంలోని వంగవీడు గ్రామ శివారులోని చెరువు ప్రాంతంలో పేకాడుతున్న వారిని శుక్రవారం అదుపులో తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోగల వంగవీడు గ్రామశివారులో పేకాడుతున్న స్థావరంపై మధిర రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి సిబ్బంది కోట ధర్మ, శంకర్‌తో కలిసి దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి బైక్, ఒక మొబైల్‌ఫోన్, రూ.1200 స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదెలు మృతి

కారేపల్లి, మే 2: విద్యుదాఘాతంతో ఐదు పాడి గేదెలు మృతి చెందిన ఘటన శుక్రవారం కారేపల్లి మండలం బొక్కలతండా సమీపంలో చోటుచేసుకున్నది. బుధవారం రాత్రి ఈదురుగాలులకు బొక్కలతండా సమీపంలో వ్యవసాయ బావులకు వెళ్లే విద్యుత్ లైన్ ఆరు స్తంభాలు నెలకొరిగాయి. ఈ విషయాన్ని రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా విద్యుత్ సరఫరాను నిలిపివేశామని అధికారులు రైతులకు తెలిపారు ఈ క్రమంలో బొక్కలతండాకు చెందిన బానోత్ హతీరాంకు చెందిన ఐదు పాడి గేదెలు మేతకు వెళ్లి పడిపోయిన విద్యుత్ తీగలను తొక్కడంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.

**రావినూతలలో మూడు గేదెలు మృతి ..**

బోనకల్లు, మే 2: మండలంలోని గార్లపాడు ఫీడర్ సమీపంలోని రావినూతల గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో గాలి దుమారం వీయడంతో ప్రమాదవశాత్తు త్రీఫేజ్ ఎల్.టీ. విద్యుత్‌లైన్ తెగిపోయింది. శుక్రవారం ఉదయం మేతకు వెళ్లిన మూడు గేదెలకు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. విద్యుత్‌శాఖ అధికారులు విచారించి తమకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు ఎర్రగాని నాగరాజు, జక్కుల వేణు, జక్కులగడ్డ గోవిందు కోరుతున్నారు.

**ధనియాలగూడెంలో నాలుగు గేదెలు మృతి**

ముదిగొండ, మే 2: విద్యుదాఘాతంతో నాలుగు పాడి గేదెలు మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకున్నది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ధనియాలగూడెం గ్రామానికి చెందిన చెరకుపల్లి వీరస్వామికి నాలుగు పాడి గేదెలు ఉన్నాయి. గురువారం రాత్రి వీచిన ఈదురు గాలులకు పొలాల్లో విద్యుత్ స్తంబాలు విరిగిపడ్డాయి. శుక్రవారం ఉదయం గేదెలు మేతకు వెళ్లగా విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే చనిపోయాయి. వీటి విలువ సుమారు రూ. 4.50 లక్షలు ఉంటుందని, ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదువకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

## సింగరేణి ఉద్యోగికి కత్తిపోట్లు

ఇల్లెందు, మే 2: సింగరేణి ఉద్యోగికి కత్తిపోట్లతో తీవ్ర గాయాలయ్యాయి. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలు.. స్థానిక జేకే కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి కొండూరి చిన్న, గురువారం రాత్రి ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో ఇద్దరు వ్యక్తులు కొప్పుల కోటయ్య, సందీప్ ఘర్షణ పడుతూ కనిపించారు. కోటయ్యపై సందీప్ కత్తితో దాడి చేస్తుండగా కొండూరి చిన్న చూశారు. సందీప్‌ను వారించేందుకు, కోటయ్యను రక్షించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే చిన్నకు కత్తిపోట్ల కారణంగా తీవ్ర గాయాలయ్యాయి. అతడి ఫిర్యాదుతో సందీప్‌పై కేసు నమోదైంది. అతడిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి ఆదేశంతో రిమాండుకు తరలించారు.

## బీఆర్‌ఎస్ నుంచి శ్రీనివాసరెడ్డి సస్పెండ్

తిరుమలాయపాలెం, మే 2: మండలంలోని రాజారాం గ్రామానికి చెందిన సామా శ్రీనివాసరెడ్డిని బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ సొంత పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీనివాసరెడ్డిరెడ్డిని జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్, నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. ఈ రోజు నుంచి అతనితో మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వేంసూరు, మే 2: మండలంలోని కందుకూరు సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు చెందిన శనివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ.విద్యుత్‌లైన్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

## నేడు చలో బస్‌భవన్



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

సత్తుపల్లి, మే 2: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ శనివారం చేపట్టిన చలో బస్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు ఎన్.రామకృష్ణ, గడ్డం శ్రీనివాసరావు, హనుమంతరావు తెలిపారు. శుక్రవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులతో వారు మాట్లాడారు. మోటార్ వెహికల్ చట్టాన్ని అతిక్రమించి అధిక గంటలు పని చేయిస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో 14 గంటలు, జిల్లాలో 16 గంటలు డ్యూటీ చేయిస్తున్నారన్నారు. రిటైర్డు ఉద్యోగులకు 2022 ఏప్రిల్ 1 నుంచి ఈఎల్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. 2021 వేతన సవరణ అమలు చేయాలని, ఆలస్యమైతే 25 శాతం ఐఆర్ ప్రకటించాలని ఎస్‌డబ్ల్యుయూ ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ గడ్డం శ్రీనివాస్, నాయకుడు హనుమంత్, రీజియన్ సెక్రటరీ ఎన్ఆర్.కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## స్త్రీ టీ స్టాల్ ప్రారంభం



స్త్రీ టీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ చందర్‌రావు

బోనకల్లు, మే 2: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గీతాంజలి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో శివశంకర స్వయం సహాయక సంఘంలోని సభ్యురాలైన షేక్ పర్వీన్‌కు ఏర్పాటు చేసిన స్త్రీ టీస్టాల్‌ను తహసీల్దార్ పొన్నం చందర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో దామాల పుల్లయ్య, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, సీసీలు శోభ, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, శ్రీనివాసరావు, ఝాన్సీబాయ్, గ్రామపెద్దలు, వీవోఏలు షేక్ ఫర్జానా, కృష్ణవేణి, రామ్మోహనచారి పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు సన్మానం



హజ్ యాత్రికులను సన్మానిస్తున్న మసీదు కమిటీ బాధ్యులు

పాల్వంచ, మే 2 : హజ్‌యాత్రకు వెళ్తున్న షేక్ మీరా సాహెబ్, షేక్ సైదులును స్థానిక జామా మసీద్ కమిటీ బాధ్యులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రపంచశాంతి కోసం పవిత్ర మక్కాలో ప్రార్థన చేయాలంటూ హజ్‌యాత్రలో పాల్గొనబోయే వారిని కోరారు. మసీదు కమిటీ బాధ్యులు ఫయాజుల్ హస్సన్, ఇబ్రహీం ఖురేషి, ఖాజా అహ్మద్, అక్బర్, మస్తాన్ ఖురేషి, ఫక్రుద్దీన్, రహీం, ఫారూఖ్, హన్ను పాల్గొన్నారు.

## కేసీఆర్ టవర్స్‌లో పిడుగుపాటు

### బైక్, ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధం



పిడుగుపాటుకు దగ్ధమైన బైక్

ఖమ్మం, మే 2 : ఖమ్మం నగరంలో శుక్రవారం తెల్లవారు జామున పెద్దఎత్తున ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నగరంలోని టేకులపల్లి కేసీఆర్ టవర్స్‌లో 5వ బ్లాక్‌కు ఎదురుగా ఉన్న గాలి రాంబాబు ఇంటిపైన పిడుగుపడటంతో అతడి ఇంట్లో వస్తువులు కాలిపోయాయి. పక్కనే ఉన్న గుంటూరు శ్రీనివాసరావుకు చెందిన బైక్ పూర్తిగా దగ్ధమైంది. వాటి పక్కనే ఉన్న 5, 6, 7 బ్లాక్‌ల్లోకి కూడా విద్యుత్ ప్రసరించడంతో ఆయా బ్లాక్‌ల్లో నివసిస్తున్న పలువురు ఇండ్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోగా లక్షల్లో ఆస్తినష్టం వాటిల్లింది.